1
నవతెలంగాణ
ఆదిలాబాద్
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ఆదిలాబాద్‌టౌన్ : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన జైనథ్ మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు పెంటపర్తి ఊశన్నకు వివిధ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. శుక్రవారం జైనథ్‌లో సన్మాన గ్రహీత పెంటపర్తి ఊశన్న, శారద దంపతులను శాలువా కప్పి, పూల బోకెలతో ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపిన వారిలో టియస్‌యూటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశోక్, స్వామి, పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్, టియుటిఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, వృకోధర్, గంగయ్య మహేంద్ర, కిష్టన్న, మహేందర్‌రెడ్డి, కత్తి శ్రీహరి, ఎంఈఓ ఉదయ్‌రావ్, పసుల ప్రతాప్, జన విజ్ఞాన వేదిక రాష్ట కార్యదర్శి నూతుల రవీందర్‌రెడ్డి, భవానీ ఆనంద్, వాకింగ్ టీం సభ్యులు శంకర్, చిన్నయ్య, సంతోష్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.



కొనసాగుతున్న క్లోరినేషన్ ప్రక్రియ

ఆదిలాబాద్‌టౌన్ : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో పట్టణంలోని టీచర్స్ కాలనీలో పట్టణానికి చెందిన సామాజికవేత్త మౌనిష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన క్లోరినేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం రెండవ రోజు కాలనీలో ఖాళీ స్థలాలలో, మురికి కాలువలలో, నీరు నిలువ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లారు. రెండు రోజులుగా మౌనిష్‌రెడ్డి తమ సిబ్బందితో క్లోరినేషన్ చేయించడంతో మున్సిపాలిటీ నుండి కూడా సిబ్బందిని ఏర్పాటు చేయగా క్లోరినేషన్ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే పట్టణంలోని దస్నాపూర్ పెట్రోల్ పంప్ నుండి టీచర్స్ కాలనీ వరకు గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందుల దృష్ట్యా స్పందించిన మౌనిష్‌రెడ్డి తన సొంత ఖర్చులతో కంకర వేసి గుంతలను పూడ్చారు.



జలం పుష్కలం..!

- పూర్తిస్థాయి సామర్థ్యానికి చేరిన జలాశయాలు
- కళకళలాడుతున్న చెరువులు, కుంటలు
- ఖరీఫ్, రబీ పంటలకు తీరనున్న సాగునీటి కొరత
- ఉమ్మడి జిల్లాలో లక్షలాది ఎకరాల ఆయకట్టుకు వరం

ఉమ్మడి జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో జలాశయాలు నిండుకుండలా మారాయి. గత ఎండాకాలంలో బోసిపోయిన కనిపించిన సాగునీటి ప్రాజెక్టులు..అడపాదడప వచ్చిన వర్షాలతో వరద నీరు వచ్చినా.. గత నెల ఆగస్టు వరకు పూర్తిస్థాయిలో నిండుకోలేదు. తాజాగా రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు తోడు.. ఎగువ నుంచి వచ్చిన వరదల కారణంగా ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. పూర్తిస్థాయిలో నిండుకోవడంతో అదనంగా వచ్చే నీటిని కిందకు వదులుతున్నారు. ప్రాజెక్టులకు తోడు స్థానిక నీటి వనరులైన చెరువులు, కుంటలు సైతం అలుగులు పారుతున్నాయి. భారీ వర్షాల కారణంగా నదీ పరివాహక ప్రాంతాల్లో పంటలకు నష్టం జరిగినా.. నీటి వనరులు నిండుకోవడంతో రానున్న రోజుల్లో పంటలకు మాత్రం ఉపయోగకరంగా మారనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే ఖరీఫ్‌తో పాటు రబీ పంటలకు సైతం ఈ నీరు దోహదం చేయనుంది.



మత్తడివాగు ప్రాజెక్టులో భారీగా చేరిన నీరు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో వర్షాధారం మీద ఆధారపడి పంటలు రైతులు అధికంగా ఉన్నా.. ఆయా సాగునీటి ప్రాజెక్టులు సైతం వారికి తోడుగా నిలుస్తున్నాయి. తాజాగా జిల్లాలో భారీ వర్షాలు కురవడంతో నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఆయా నదులు, వాగులపై నిర్మించిన ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకున్నాయి. దీంతో అధికారులు అధికంగా వచ్చే నీటిని కిందకు వదిలేస్తున్నారు. ప్రాజెక్టులు నిండుకుండలా మారడంతో పంటలకు ప్రయోజనం చేకూర్చనుంది. కడెం ప్రాజెక్టులో గతేడాది గేట్ల మరమ్మతుల కారణంగా నీటిని నిల్వ చేయకపోవడంతో రబీ పంటలకు నీరందించలేదు. కానీ ఈ ఏడాది మాత్రం ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 700మీటర్లకు గాను 697 మీటర్లకు చేరుకుంది. దీంతో అక్టోబర్ నుంచి ప్రారంభం కానున్న ఖరీఫ్‌తో పాటు రానున్న రబీ సీజన్‌లో 68వేల ఎకరాలకు నీరందించనుంది. సాత్నాల ప్రాజెక్టుకు 286మీటర్లకు గాను పూర్తిస్థాయికి చేరుకుంది. మత్తడివాగు 0.571టీఎంసీల నిల్వ సామర్థ్యం కాగా ప్రస్తుతం 0.475టీఎంసీలకు చేరుకోగా 8500ఎకరాల ఆయకట్టుకు నీరందించనుంది. కుమురంభీం అడ ప్రాజెక్టు 10.39టీఎంసీల సామర్థ్యం కాగా ప్రస్తుతం 5.61టీఎంసీలు మాత్రమే ఉంది. ప్రాజెక్టుకు ఉన్న సమస్య కారణంగా ఎక్కువగా నిల్వ చేయలేదని తెలిసింది. ఎన్టీఆర్‌సాగర్(చెలిమెల వాగు) ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 326మీటర్లకు చేరింది. సుమారు 6వేల ఎకరాలు తడపనుంది. వట్టివాగు 239మీటర్లకు గాను 238 మీటర్ల సామర్థ్యానికి చేరుకుంది. దీనికి 24,500 ఎకరాలు సాగులోకి రానుంది. స్వర్ణ ప్రాజెక్టు 1.485టీఎంసీల సామర్థ్యం కాగా 1.323టీఎంసీలకు చేరుకుంది. దీని కింద 8589 ఎకరాల పంటలకు ప్రయోజనం చేకూరుతుంది. గడ్డెన్నవాగు నీటి సామర్థ్యం 358.7మీటర్లు కాగా పూర్తిస్థాయిలో నిండుకుంది. దీంతో ఈ ప్రాజెక్టు కింద మరో 14వేల ఎకరాలు సాగులోకి రానుంది. వీటితో పాటు మరికొన్ని చిన్నస్థాయి ప్రాజెక్టులు, బ్యారేజీలు సైతం నిండుకోవడంతో రైతాంగం సాగుకు ఉపయోగపడనున్నాయి.



కడెం ప్రాజెక్టు ద్వారా నీటి విడుదల

చెరువులు, కుంటలతోనూ ప్రయోజనం..!

ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులే కాకుండా చెరువులు, కుంటలు సైతం పంటల సాగుకు ఉపయోగపడుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 824వరకు చెరువులు ఉండగా ఖరీఫ్, రబీ సీజన్‌లో వాటి కింద సాగవుతున్న ఆయకట్టుకు ఉపయోగపడుతున్నాయి. స్థానిక రైతులు మోటార్ల ద్వారా నీటిని తీసుకుంటూ పంటల సాగుకు ఉపయోగించుకుంటున్నారు. నిర్మల్ జిల్లాలో చెరువుల ద్వారా అధికంగా పంట సాగవుతుండగా.. మిగితా ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలోనూ కొంత మేర ప్రయోజనం కలుగుతోంది. చెరువులు, కుంటలు నిండుకోవడం ద్వారా కేవలం పంటలకే కాకుండా పశువులకు సైతం తాగునీటికి ఉపయోగపడుతున్నాయి. చెరువుల్లో నీళ్లు ఉంటే గ్రామాల్లోని చేతిపంపులు కూడా పనిచేసేందుకు ఆస్కారం ఉంటుంది.

యాసంగి పంటలకు నీళ్లిస్తాం : రవీందర్, నీటిపారుదలశాఖ ఎస్ఈ

కడెం ప్రాజెక్టు నుంచి ఇప్పటికే ఖరీఫ్‌కు నీళ్లు విడుదల చేశాం. ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకోవడంతో రానున్న రబీ సీజన్‌లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీళ్లందించేలా కృషి చేస్తాం.

మాక్ డ్రిల్ అవగాహన అధికారులకు అవసరమే

- ఎస్టీపీపీ ఈడీ ఎస్‌వీ రాజశేఖర్‌రావు



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి వ్యాప్తంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ డ్రిల్‌పై అధికారులు అవగాహన కలిగి ఉండటం అవసరమేనని ఎస్టీపీపీ ఈడీ (హెడ్ ఆఫ్ దీ ప్లాంట్) ఎస్‌వీ రాజశేఖర్‌రావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పరిపాలన భవనంలో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మల్టీ ఏజెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ కమాండెంట్ యోగేష్ పర్మార్ మాట్లాడుతూ మాక్ డ్రిల్ జరిగిన తీరును విశ్లేషించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎస్టీపీపీలో వార్షిక మల్టీ ఏజెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించామని తెలిపారు. ఊహించని సంఘటనలు, టెర్రరిస్ట్, మావోయిస్టులు ప్లాంట్‌లోకి చొరబడినప్పుడు ప్లాంటను, అక్కడున్న అధికారులను, ఉద్యోగులను ఎలా కాపాడుకోవాలో ఈ మాక్ డ్రిల్ ద్వారా చూపించామన్నారు. మాక్ డ్రిల్‌ను ప్లాంట్ అధికారులతో కలిసి ఈడీ రాజశేఖర్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ జీఎం శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జేఎన్ సింగ్, ఏజీఎం సివిల్ కేఎస్ఎన్ ప్రసాద్, ఏజీఎం ఫైనాన్స్ సుధాకర్, ఏజీఎం ఈఅండ్ఎం మదన్ మోహన్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సత్యనారాయణ, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ సముద్ర శ్రీనివాస్, ఎస్ఓటూ ఈడీ ప్రభాకర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ పాల్గొన్నారు.

కోతకు గురైన రోడ్లకు మరమ్మత్తులు



నవతెలంగాణ-సిరికొండ

వర్షాకాలంలో గ్రామాల్లో కోతకు గురైన రోడ్లను బాగు చేసి అభివృద్ధి చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం లచ్చింపూర్, తిమ్మపూర్ గ్రామాల్లో పర్యటించారు. లచ్చింపూర్‌లో ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. నాణ్యమైన విద్య, భోజనాన్ని అందించాలన్నారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు నష్టపరిహారాన్ని అందజేసి ఆదుకుంటామని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రం నుండి వాయిపేట్ వెళ్లే రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తుల కోసం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రఘురాం, అనిల్, ఇమామ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ నామినేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలి



ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నామినేషన్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు మండల, జిల్లాస్థాయి టెక్నికల్ కమిటీలను నియమించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి టి.ప్రణీత తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల నెం.2లో నిర్వహించిన మండల, జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ మనక్ నామినేషన్స్ కమిటీల సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు తప్పక అందజేయాలని ఆదేశించారు. మండల స్థాయి కోఆర్డినేటర్లుగా నియమితులైన వారు మండల పరిధిలోని అన్ని పాఠశాలలను 14 తేదీలోపు స్వయంగా పర్యవేక్షించిగాని, ఫోన్ ద్వారా గాని నామినేషన్లను ప్రక్రియను పూర్తి చేయాల్సిందిగా కోరారు. జిల్లా సైన్స్ అధికారి రఘు రమణ, అదనపు సైన్స్ అధికారి ఆరె భాస్కర్, రిసోర్స్ పర్సన్ నిఖిలేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి మండల కోఆర్డినేటర్లుగా నియమించబడ్డ ఉపాధ్యాయులు, వివిధ సబ్జెక్టు ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

టీపీసీసీ ప్రెసిడెంట్‌కు కంది శుభాకాంక్షలు

ఆదిలాబాద్‌టౌన్ : టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ నియామకం పట్ల ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు తన హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, మహేష్ కుమార్‌గౌడ్ నాయకత్వంలో స్థానిక ఎన్నికల్లో సంపూర్ణ విజయాలు సాధించడంతో పాటు పార్టీ బూత్ స్థాయి నుండి పటిష్టమవుతుందని పేర్కొన్నారు. ఈ నియామకం చేసిన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌కు, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



అంగన్‌వాడీల్లో పౌష్టికాహారాన్ని అందించాలి

- కలెక్టర్ రాజర్షి షా
- కోతకు గురైన రోడ్లు, కల్వర్టుల పరిశీలన



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని మర్కగూడలో వర్షానికి దెబ్బతిన్న వంతెన, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి నిల్వ ఉన్న సరుకులను, రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో స్వయాన భోజనం వడ్డించారు. అనంతరం మూత్నూర్ సెక్టార్‌లోని గిన్నెర అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాటగూడ, లాల్‌టెకిడ్‌లో వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను, వంతెనలను పరిశీలించారు. మొబైల్ యాప్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో హాజరు నమోదును పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి భోజనం అందించడం లేదని, పప్పుతో పాటు ఆకుకూరలు, కూరగాయలతో పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. బలమైన ఆహారం అందించినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం పోషణ అభియాన్‌లో భాగంగా సెప్టెంబర్ పోషణ మాసంలో గిన్నెర అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని బాలామృతంతో చేసిన లడ్డూలను చిన్నారులకు అందించి గ్రోత్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయన్న, పిఆర్‌ఈఈ శివరామ్, డీఈ రమేష్, ఏసీడీపీఓ మిల్కా, సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వేదవ్యాస్ శ్రమ వెలకట్టలేనిది

- జిల్లా వైద్యాధికారి రాజేందర్



నవతెలంగాణ-సారంగాపూర్

వేదవ్యాస్ తీసుకున్న శ్రమ వెలకట్టలేనిదని జిల్లా వైద్యాధికారి రాజేందర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సునీల్ అన్నారు. తాను పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చుట్టపు చూపుగా వచ్చిన ఓ మహిళ ప్రాణాలు కాపాడేందుకు ఆ వైద్యుడు చేసిన ప్రయత్నం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ గ్రామానికి చెందిన దేవునూరి లక్ష్మి చించోలి(బి)లో బంధువుల ఇంటికి బుధవారం వచ్చింది. అప్పటికే ఆమె జ్వరంతో బాధపడుతుండగా వచ్చిన మరుసటి రోజు జ్వర తీవ్రత మరింత పెరగడంతో బంధువులు గ్రామంలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చారు. జ్వరాల సీజన్ కావడంతో సమాచారాన్ని వైద్య సిబ్బంది సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ వేదవ్యాస్‌కు అందించారు. ఆయన వెంటనే చించోలి గ్రామానికి చేరుకొని లక్ష్మిని పరీక్షించారు. పేదరికంలో ఉన్న ఆమెను వెంటనే నిర్మల్ జిల్లా కేంద్ర దవాఖానకు దగ్గరుండి తరలించారు. రక్త పరీక్షలు చేయడంతో డెంగ్యూ నిర్ధారణ అయింది. ప్లేట్లెట్స్ గణనీయంగా పడిపోయి 20వేల లోపు అయ్యాయి. లక్ష్మి ప్రాణాపాయ స్థితిలో ఉందని గమనించి డాక్టర్ వేదవ్యాస్ స్థానికంగా ఉన్న బ్లడ్ డోనర్స్ ఆచూకీ తీసుకున్నారు. లక్ష్మికి అరుదుగా అవసరమయ్యే సింగిల్ డోనర్ ప్లే ట్లెట్స్ అవసరం కావడంతో అలాంటి రక్తదాతల కోసం ప్రయత్నించారు. రక్తదానం సామాజిక సేవలో పేరున్న తలకొక్కుల నరహరిని సంప్రదించారు. శుక్రవారం తెల్లవారుజామున ముజీబ్ ద్వారా రక్తదానం చేయించి సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ ఎక్కించారు. దీంతో ఇప్పుడు లక్ష్మి కోలుకుంటోంది. రోగి ప్రాణాలు కాపాడేందుకు వృత్తి ధర్మంతో పాటు సామాజిక బాధ్యత తీసుకొని రెండు రోజులు శ్రమించిన డాక్టర్ వేద వ్యాస్‌ను పలువురు అభినందిస్తున్నారు.

డెంగ్యూ నిర్ధారణతో అప్రమత్తం

నవతెలంగాణ-తాంసి

పొన్నారి గ్రామంలో డెంగు వ్యాధి నిర్ధారణ కావడంతో శుక్రవారం ఎడీఎంహెచ్‌ఓ డాక్టర్ సాధన, పీహెచ్‌సీ డాక్టర్ శ్రావ్యవాణి తమ సిబ్బందితో కలిసి గ్రామంలో మల్టీ పర్పస్ సిబ్బందితో క్లోరినేషన్ నిర్వహించారు. గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాధన మాట్లాడుతూ దోమకాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందన్నారు. చెత్తాచెదారం పరిసర ప్రాంతాల్లో ఉండటంతో దోమల ఉధృతి ఎక్కువగా ఉంటుందన్నారు. మురికి నీటి నిల్వలలో ఆయిల్ పోయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగన్న, ఆరోగ్య సిబ్బంది తులసీరామ్, సంపత్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

రూ.41.5కోట్లతో క్యాతన్‌పల్లి మున్సిపాలిటీకి తాగునీరు

- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీకి అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ.41.5కోట్ల నిధులతో పూర్తి స్థాయిలో తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని అమ్మ గార్డెన్స్ సమీపంలో అమృత్ 2.0 పథకంలో భాగంగా నూతనంగా నిర్మించే వాటర్ ట్యాంక్‌కు కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే వివేకానంద, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, కమిషనర్ మురళీకృష్ణతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ క్యాతన్‌పల్లి పట్టణానికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సంక్షేమం కొరకు ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసి అర్హులైన లబ్దిదారులకు అందించే విధంగా అధికార యంత్రాంగంతో కలిసి పని చేస్తామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలో రూ.41.5కోట్లతో పనులు చేపడతామన్నారు. జనాభా ప్రాతిపదికన భవిష్యత్తులో సైతం ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యలు లేకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



నస్పూర్: విద్యార్థులను లక్ష్యసాధన దిశగా నడిపించే ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని ఆల్‌ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నస్పూర్ ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పోచయ్య, శ్రీరాంపూర్ ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు రాధా కుమారి, ట్రస్మా నాయకులతో కలిసి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉంటూ కొత్త విషయాలు, నైపుణ్యాలు నేర్చుకోవాలని అన్నారు. రానున్న కాలంలో రాష్ట్రంలో పూర్తిస్థాయిలో సీబీఎస్ఈ విద్యా విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమను తాము సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాల నుంచి డొమెస్టిక్ కరెంటు చార్జీలు వసూలు చేయాలని కోరారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, గౌరవ అధ్యక్షుడు బత్తిని దేవన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్, మండల అధ్యక్షుడు మైదం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఊట్ల సత్యనారాయణ, కోశాధికారి అంబాల రాజకుమార్, ఉపాధ్యక్షుడు అమన్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ఇబ్రహీం, జిల్లా కోశాధికారి శ్యాంసుందర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్‌లు రజిని, విష్ణువర్ధన్‌రెడ్డి, రమేష్, సన్నీ, ఎంఆర్‌సి దేవేంద్ర, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

కేజీబీవీ పాఠశాలలో వైద్యశిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-దస్తురాబాద్



మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ వైద్య శిబిరంలో విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్టులు, చికిత్స అందించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, హెచ్‌ఈఓ శైలేంద్ర కన్నయ్య, పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో వరుసగా కురుస్తున్న భారీ వర్షాలు, పొంగుతున్న నదులు, వాగులు వంకలతో పోటెత్తుతున్న వరదలు గ్రామీణ ప్రాంతాలను అతులాకుతులం చేస్తున్నాయని, పంటలు నష్టపోయిన రైతులకు ఫసల్ బీమా, మార్గదర్శకాల ప్రకారం పరిహారం చెల్లించాలని, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భీంపూర్, జైనథ్, బేలా మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతుల పంటపొలాలల్లో పంట నష్టపోయిన రైతులకి, కేంద్ర ప్రభుత్వం 2016 ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని గతరాష్ట్ర ప్రభుత్వం 2020 నుంచి 2023 వరకు ఎలాంటి పంటల బీమా పథకాన్ని అమలు చేయలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా వివిధ గ్రామాల్లో పంటనష్టపోయిన రైతులకి రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరాకి రూ.10వేల సాయం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీనివ్వడంతో, రైతుల పంట పొలాల్లో నష్టపోయిన పంటల వివరాలను తొందరగా సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి పరిహారం అందించే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు.

కారణం చూపకుండా తొలగించడం బాధాకరం



నవతెలంగాణ-నేరడిగొండ

కారణం చూపకుండా తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పార్ట్‌టం టైమ్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వారిని తొలగించడం బాధకరమని అసోసియేషన్ సభ్యులు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పార్ట్ టైం అన్న పేరుతో రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అందరం కూడా అంకితభావంతో పని చేస్తున్నామని తెలిపారు. తమపై ఎలాంటి ఆరోపణలు లేకుండా ఎటువంటి కారణం చూపకుండా ఒక్కసారిగా తొలగించడం బాధాకరమని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పార్ట్ టైం ఉపాధ్యాయులను తొలగించడం బాధాకరమని అన్నారు. వీరికి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు.

ప్రెస్‌క్లబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రంలో నూతనంగా స్థాపించిన ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌ను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ప్రెస్‌క్లబ్ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా మంచి చెడును చూపిస్తూ ప్రజలకు అద్భుతమైన సమాచారం అందిస్తారని అన్నారు. వార్తలను సేకరించడంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మెన్ రవీందర్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, గాజుల దేవేందర్, గౌరవ అధ్యక్షులు ఫసియొద్దీన్, ఉపాధ్యక్షులు అజారుద్దీన్, ప్రధాన కార్యదర్శి మదన్ సింగ్, కోశాధికారి గాజుల శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి నవీన్, స్వామిగౌడ్, నాయకులు ప్రతాప్‌సింగ్, సురేందర్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

- ఎస్సై రాహుల్ గైక్వాడ్



నవతెలంగాణ-దస్తురాబాద్

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని, దీనికి ప్రజలందరూ సహకరించాలని ఎస్సై రాహుల్ గైక్వాడ్ కోరారు. శుక్రవారం మండలంలోని రేవొజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఏలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. మండపాల దగ్గర విద్యుత్ తీగలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శరత్‌రెడ్డి, రఘు, రాజేందర్, రాము, రవి, రంజిత్, సాయి, సత్తన్నా, పవన్, దశరథ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి

- డీఎల్‌పీఓ ప్రభాకర్

నవతెలంగాణ-నార్నూర్

వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రతేక శ్రద్ధ వహించాలని నీటి నిల్వ లేకుండా చూడాలని డీఎల్‌పీఓ ప్రభాకర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద వర్షపు నీటి నిల్వను పరిశీలించారు. నీటి నిల్వ లేకుండా దోమలు వృద్ధి చెందకుండా చూడాలని యజమానులకు సూచించారు. అదేవిధంగా గాదిగూడ మండలంలోని లోకారి(కే) రాజుల గూడ, బుడకుంగూడ, గోదురుగూడలలో ఝరి ఆస్పత్రి డాక్టర్ సంజీవ్ కుమార్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ర్యాపిడ్ ఫీవర్ సర్వే, వైద్య శిబిరాన్ని పరిశీలించారు. గ్రామాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు ఉన్న వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. వారి వెంట హెల్త్ సూపర్ వైజర్ ఆడే సంజయ్, పంచాయతీ కార్యదర్శి మెస్రం విజయ్ కుమార్, హెచ్‌ఏ ప్రకాష్, వైద్య సిబ్బంది మెస్రం శ్రీదేవి, ఆశాలు గిర్జాబాయి, దూర్పత ఉన్నారు.



రోడ్లు, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రోడ్లు, కల్వర్టులు కొట్టుకు పోవడంతో పాటు నష్ట పోయిన పంటల పరిహారంపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భరోసా ఇచ్చారు. శుక్రవారం మండలంలోని వడ్‌గావ్, వాల్గొండ, హీరాపూర్, పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలో ఎమ్మెల్యే పర్యటించారు. కోతకు గురైన రోడ్లు, కల్వర్టులను పరిశీలించారు. గోకుల్‌నగర్, మారుతీగూడ కల్వర్టు వద్ద అప్రోచ్ రోడ్డు కోతకు గురికావడంతో మరమ్మత్తు పనులను పరిశీలించారు. అవసరమైన చోట గ్రావెల్ వేసి యుద్ధ ప్రాతిపదికన వెంటనే మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. పై గ్రామాల్లో వాగు పరీవాహక ప్రాంతాల్లో వరద ఉధృతికి పత్తి, సోయా తదితర పంటలకు భారీగా నష్టం వాటిల్లిందని, తమను ప్రభుత్వం తరపున ఆదుకోవాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. వ్యవసాయ అధికారికి ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే నష్టపోయిన పంటలకు సర్వే చేసి నివేదిక అందించాలని ఆదేశించారు. పాతగూడ, జెండా గూడ గ్రామస్తులకు రోడ్డు, కల్వర్టు లేక పోవటంతో నానా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే వెంట తహసీల్దార్ ప్రవీణ్, నాయకులు జుగాదిరావ్, తులసి రామ్, ముఖాడే ఉత్తమ్ ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైంది..

- ప్రయివేట్ టీచర్ల సమస్యలు పరిష్కరిస్తాం
- ఎమ్మెల్యే పాయల్ శంకర్
- ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉపాధ్యాయుల వృత్తి చాలా గౌరవంగా ఉంటుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం తెలంగాణ రికగ్నైజేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్(ట్రస్మా) ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్టీయు భవనంలో గురుపూజోత్సవం నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రంగినేని పవన్‌రావ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా ప్రయివేట్ పాఠశాలలో పనిచేస్తున్న 170 మంది ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల మాదిరి ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకూ సన్మానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇచ్చేవి వేతనాలు కావని గౌరవ వేతనమని తెలిపారు. ప్రయివేట్ పాఠశాల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. త్వరలోనే ప్రైవేట్ టీచర్లతో సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన వారందరికీ విడతల వారీగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి టి.ప్రణీత, ఎంఈఓ సోమయ్య, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, రాష్ట్ర కోశాధికారి రాఘవేంద్రరెడ్డి, వి.ఆదినాథ్, కోశాధికారి దేవేందర్ పటాస్కర్, ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, సెక్టోరియల్ అధికారి సుజిత్, దారట్ల జీవన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



తాంసి



తలమడుగు

నవతెలంగాణ-తాంసి

గర్భిణులు పౌష్టిక ఆహారాన్ని తింటేనే ఆరోగ్యంగా ఉంటారని డీబ్ల్యుఓ సబిత అన్నారు. శుక్రవారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాలలో పోషణ మాసం సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం అందించే పలు రకాల ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, వివిధ రకాల పప్పు దినుసులు, గింజలతో తయారు చేసిన వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీబ్ల్యుఓతో పాటు మెడికల్ అధికారులు మాట్లాడుతూ మహిళలు గర్భిణిగా ఉన్న సమయంలో పౌష్టికాహారాన్ని తీసుకోని కారణంగా బలహీనంగా ఉండటంతో పాటు కడుపులోని బిడ్డ కూడా రక్తహీనతతో బలహీనంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా అంగన్వాడీ సిబ్బంది అందించే అన్ని రకాల పౌష్టికాహారాన్ని తినాలన్నారు. ప్రతి పేద గర్భిణీ, బాలింత, కిశోర్ బాలికలు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఉద్దేశంతో అంగన్వాడీ కేంద్రాలలో అన్ని రకాల పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. పుట్టిన బిడ్డకు ఆరు మాసాల వరకు కేవలం తల్లిపాలనే పట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు సురేఖ, నర్సమ్మ, సూపర్వైజర్లు గౌరీరాణి, ముంతాజ్, మెడికల్ ఆఫీసర్ శ్రావ్యవాణి, ఆరోగ్య సిబ్బంది సంపత్‌కుమారి, లక్ష్మి, మాజీ సర్పంచ్ కృష్ణ, అంగన్వాడీ సిబ్బంది వెంకటమ్మ, విఠాబాయి, భాగీరథ, విజయలక్ష్మి, స్వరూప, గంగమ్మ పాల్గొన్నారు.

తలమడుగు : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ పోషణ మాసం సందర్భంగా మండలంలోని సుంకిడి గ్రామ రైతువేదికలో గురువారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తలమడుగు, భరంపూర్ సెక్టార్ల నుండి అంగన్వాడీలు ప్రకృతి పరంగా లభించే ఆహార పదార్థాలతో వంటకాలను ప్రదర్శించారు. మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్నట్లు సిడిపిఓ సురేఖ తెలిపారు. రెండు సెక్టార్లలోని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు వివిధ రకాల వంటలు తయారు చేశారు. కుచులాపూర్ అంగన్వాడీ రాఖీకి మొదటి, ఝరికి చెందిన అనసూయకు రెండో, ఖోడద్‌కు చెందిన లక్ష్మికి మూడో బహుమతి మండల అధికారులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీఓ శేఖర్, పీహెచ్‌సీ డాక్టర్ హరీష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మంజుల, రమణ, రాధ, కళావతి, పద్మ, శోభ, జ్యోతి పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- డీఎస్పీ గంగారెడ్డి



నవతెలంగాణ-సారంగాపూర్

గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో గణేష్ మండపాల నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్‌శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్‌పోర్టల్.టీఎస్‌పోలీస్.గావ్.ఇన్ వెబ్‌సైట్‌లో మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ అయ్యాక పోలీస్ స్టేషన్ నుంచి వచ్చే అనుమతితో పాటు క్యూఆర్ కోడ్‌ని, వారికి జారీ చేసిన సూచనల పట్టికని మండపం వద్ద అందరికీ కనపడే విధంగా ఉంచాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపం వద్ద తప్పని సరిగా ఏర్పాటు చేయాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణ, ఎస్సై శ్రీకాంత్ తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ లక్ష్మీ కాంతారావు, ట్రాన్స్‌కో ఏఈ సాయి కిరణ్, గణేష్ మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



నవతెలంగాణ-తాంసి

మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుతూ మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత శిక్షణ కార్యక్రమం శుక్రవారం భీంపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో భీంపూర్, గుంజాల, వడ్‌గాం, రాజ్‌ఘడ్, డబ్బాకుచి, బెల్సారి రాంపూర్, అందరబంద్ గ్రామాలకు సంబంధించిన స్వయం సహాయక బృందాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహిత ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ రావు మాట్లాడుతూ మహిత స్వచ్ఛంద సంస్థ ద్వారా బీంపూర్ మండలంలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరిస్తూ, అధునాతన వ్యవసాయ పద్ధతులు జీవనోపాదులు మెరుగుపరుస్తూ గిరిజన మహిళలు వారి కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం కోసం 50 మంది రైతులకు 50 ఎకరాలకు కూరగాయల సాగు కొరకు చేయూతనందించినట్లు తెలిపారు. నాబార్డ్ ఆర్థిక అక్షరాస్యత శిక్షకులు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ కాలంలో బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాల్సిన అవసరం ఎంతగానో ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ వరుసగా సంపాదించే సంపాదనలో 30శాతం తప్పకుండా జమ చేయాలని అన్నారు. ఈ ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ డిజిటల్ పేమెంట్‌ల గురించి తప్పకుండా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్‌రావు, డీసీసీబీ భీంపూర్ బ్యాంకు మేనేజర్ పల్లవి, మండల సమాఖ్య అధ్యక్షురాలు అనసూయ, మండల సమాఖ్య సెక్రటరీ రమాదేవి, ఐకేపీ ఎపీఎం ప్రసాద్‌రాజు, నాబార్డ్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ అశోక్ రెడ్డి, ఐకేపీ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు రవీందర్, దయాకర్, బాలాజీ, మహిత స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్‌రావు, ప్రతినిధులు ఆదర్శ్ ప్రవీణ్, వివిధ గ్రామాలకు సంబంధించిన స్వయం సహాయక బృందాల సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జిల్లాస్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం పొచ్చర జెడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి అండర్-14 బాలికల కబడ్డీ ఎంపిక పోటీలు ఉత్సాహంగా జరిగాయి. పోటీలను ఆర్గనైజింగ్ సెక్రటరీ కాంతారావు తో కలిసి పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం సంగీత క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. ఆటల్లో రాణిస్తే ఉజ్వల భవిషత్తు ఉంటుందన్నారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కాంతారావు మాట్లాడుతూ జిల్లా, జోనల్ స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా క్రీడాకారులు పట్టుదలతో కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేటా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.స్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు నాందేవ్, రేణుక, జ్యోతి, గోపాల్, ఉపాధ్యాయులు సంతోష్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతానికి గురై రైతు కూలీ మృతి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండలంలోని మాడగూడ గ్రామానికి చెందిన కొడప గంగారాం (48) విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మడగూడ గ్రామ సమీపంలోని పత్తి చేనులోకి కూలీగా వెళుతున్న రైతు పత్తి పంటలోకి వెళుతుండగా పత్తి పంటకు అడవిపందుల నుంచి రక్షణగా అమర్చిన వైర్లకు విద్యుత్ అమర్చడంతో అటుగా వెళుతున్న కొడప గంగారాంకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్టు పేర్కొన్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. ఇదిలా ఉండగా మండలంలో విద్యుత్ అధికారులు విద్యుత్‌పై అవగాహన కల్పించకపోవడంతో ఈ విధంగా ఎందరో విద్యుద్ఘాతానికి గురై మృతి చెందినట్టు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగాలకు 10న ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ కామర్స్‌లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంగ్లీష్ (01), ఎకనామిక్స్ ఉర్దూ మీడియం(01) సబ్జెక్టులలో ఖాళీలు ఉన్నయని, అభ్యర్థులు సంబంధిత పీజీలో 55శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50శాతం మార్కులున్నవారు అర్హులని పేర్కొన్నారు. నెట్, సెట్, పీహెచ్‌డీ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, బోధనా అనుభవం ఉన్న అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రం సమర్పిస్తే వెయిటేజీ ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు తగిన ధ్రువపత్రాలతో ఈ నెల 09వ తేదీలోగా కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలనీ, 10న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించబడుతాయనీ పేర్కొన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

మద్యం మత్తులో డయల్ 100కి ఫోన్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-ఖానాపూర్

మద్యం మత్తులో ఓ వ్యక్తి డైల్ 100కి అనవసరంగా ఫోన్ చేస్తూ న్యూసెన్స్ చేసిన వ్యక్తికి శుక్రవారం జైలు శిక్ష పడింది. సీఐ సైదారావు, ఎస్సై లింబాద్రి తెలిపిన వివరాల ప్రకారం... ఖానాపూర్ మండలంలోని రామ్‌రెడ్డి పల్లె గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనే వ్యక్తి 5న అధిక మద్యం తాగి డయల్ 100 నెంబర్‌కు అకారణంగా పలుమార్లు ఫోన్ చేస్తూ, పోలీసుల విలువైన సమయాన్ని వృధా చేయించి, న్యూసెన్స్ చేసినటువంటి వ్యక్తిపై న్యూసెన్స్ కేసు పెట్టి కోర్టులో హాజరు పరిచారు. ఆ వ్యక్తికి మెజిస్ట్రేట్ రెండు రోజులు జైలు శిక్ష విధించారు.

కొనసాగుతున్న డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యారోగశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని రాంనగర్, దస్నాపూర్ కాలనీల్లో వైద్య సిబ్బంది డోర్ టు డోర్ ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న పిల్లలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇళ్లలో డెంగ్యూ నివారణ కోసం ఫైరిత్రం స్ప్రే చేశారు. ప్రజలు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీవాణి, ఆశా కార్యకర్త సునీత, ఆర్పీ ధనశ్రీ, వైద్య సిబ్బంది పరశురాం పాల్గొన్నారు.



వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-సిరికొండ

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని మండల ప్రత్యేక అధికారి, డిఎల్పిఓ ఫణిందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డ్రై డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ట్యాంకుల్లో నిలువ నీటిని తొలగించారు. ప్రతి ఒక్కరు జాగ్రతలు పాటించాలని కోరారు. దోమలు దరి చేరకుండా చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, హెల్త్ అసిస్టెంట్ గంగారాం, ఏఎన్ఎం సుశీల, ఆశా వర్కర్ జ్యోతి పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల బదిలీ..బడికి తాళం..!



నవతెలంగాణ- నార్నూర్

ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం మారెగావ్ పాఠశాల మూతపడినట్లు ఉంది. ఇక్కడ పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు ఇటీవల బదిలీ కావడంతో బోధన చేసే వారు లేక పాఠశాలకు తాళం వేశారు. ఇక్కడ కొత్తగా ఎవరినీ నియమించలేదు. సుమారు నెల రోజుల నుంచి బడికి తాళం ఉండటంతో ఇక్కడ చదువుతున్న విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పాఠశాల లేకపోవడంతో సమీపంలోని వాగులు, వంకల వెంట తిరుగుతున్నారు. ఈ భయంతో తల్లిదండ్రులు విద్యార్థులను వెంట తీసుకొని వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. బదిలీ అయిన స్థానంలో కచ్చితంగా ఉపాధ్యాయులను నియమించాల్సి ఉండగా అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోలేదు. దీంతో పేద విద్యార్థులకు విద్య దూరమయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉపాధ్యాయులను నియమించాలని ఆ గ్రామస్తులు పుస్నాక్ గంగారాం, లింగుపటేల్, చందు, మోహన్, విలాస్, గణపత్, రూపాబాయి, గిరిజాబాయి కోరుతున్నారు.

యూ డైస్‌పై ఉపాధ్యాయులకు అవగాహన

నవతెలంగాణ- కౌటాల

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కౌటాల,చింతలమానేపల్లి మండలాల అధికారులు దావుడే హన్మంతు, ఫసల జయరాజ్ ఆధ్వర్యంలో యూ డైస్‌పై అవగాహన కల్పించారు. రెండు మండలాలకు చెందిన ప్రభుత్వ ప్రయివేటు ఉపాధ్యాయులకు యూ డైస్‌లో వివరాలు నమోదుపై వివరించారు.విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆర్‌పీలు నాయికిని శ్రీనివాస్, శివాజీలు అవగాహన కల్పించారు. ఎఫ్ఎల్ఎం పరీక్ష విధానాన్ని ప్రతి పాఠశాలలో పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. విద్యావిధానంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నోడల్ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎంలు నారాయణసింగ్, నానాజీ, పెద్దయ్య, రెండు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు వాడాలని విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని దేవాపూర్ ఓరియంట్ యూనిట్ హెడ్ బాల గిరిధర్, సీనియర్ హెచ్ఆర్ జీఎం ఆనంద్ కులకర్ణి, పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో డీఏవీ ఓరియంట్ జ్ఞాన్ మందిర్ పాఠశాల విద్యార్థులు వినాయక నవరాత్రుల సందర్భంగా అందరూ మట్టి విగ్రహాలను వాడాలని కోరుతూ భారీ ర్యాలీ తీశారు. వాతావరణం, నీటి కాలుష్యం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ కొనసాగించారు.

గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-లోకేశ్వరం

గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై జి.అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని లక్ష్మి ఫంక్షన్‌హాల్లో మండలంలోని ఆయా గ్రామాల గణేష్ మండపాల సభ్యులతో అధికారులు శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై అశోక్ మాట్లాడుతూ గణేష్ మండపాలకు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. నిమజ్జనం బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్కా మోతీరాం, ఎస్బీ హరీశ్, ఆయా గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఖంపూర్‌లో వైద్య శిబిరం

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని ఖంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఖాతిగూడ, ఖాంపూర్‌లో శుక్రవారం హెచ్ఈఓ తులసిదాస్ హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరం, జలుబు, దగ్గు ఉన్న వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఇంటింటా తిరుగుతూ డ్రైడే సందర్భంగా పరిసరాలను పరిశీలించారు. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. డ్రమ్, కుండలో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. చెత్త చెదారం మురికి కాలువలో పాడేయకుండా, ప్రత్యేక వాహనంలో డంపింగ్ యార్డ్‌కు తరలించాలని, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో ఏంఎల్‌హెచ్‌పీ హిమబిందు, పంచాయతీ కార్యదర్శి కాశిరాం, వైద్య సిబ్బంది గోకుల్, మాన్కుబాయి, ఈశ్వరి, అంగన్‌వాడీ టీచర్ సలాం లక్ష్మి ఆశా కార్యకర్తలు రంభాబాయి, లక్ష్మి, ఛాయా ఉన్నారు.

నాలుగో విడత ద్వారా ఐటీఐలో అడ్మిషన్లు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మిగిలిన సీట్లకు నాలుగో విడత ద్వారా ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపల్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న సీట్లలో, మొదటి మూడువిడతల్లో సీట్లు కేటాయించబడని అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈనెల 20 వరకు అవకాశం ఉందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9493535378 నెంబర్ సంప్రదించాలని పేర్కొన్నారు.

అధ్యాపక పోస్ట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అడె నాగ మల్లయ్య తెలిపారు. పీజీటీ సివిక్స్ సబ్జెక్టును బోధించేందుకు ఎంఏ పొలిటికల్ సైన్స్, సోషల్ బీఈడీ, టెట్ అర్హత గల అభ్యర్థులు ఈ నెల 10లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కే.రాధ, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, ఉపాధ్యక్షులు విజయ, జిల్లా నాయకులు భాగ్య, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిర్మల్

ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌వీ రమణ అన్నారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆశ కార్యకర్తలను రెగ్యులర్ చేయాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని అన్నారు. చట్టాలను ఇంకా పకడ్బందీగా అమలు చేయాలని, మహిళలకు రక్షణ కల్పించాలని అన్నారు. అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, అధ్యక్షులు పి. గంగామణి, జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, జిల్లా కోశాధికారి శ్రామిక మహిళా కన్వీనర్ బి.లలిత, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కే.రాధ, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, ఉపాధ్యక్షులు విజయ, జిల్లా నాయకులు భాగ్య, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధరణి, ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై తహసీల్దార్‌లతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ స్థలాల హద్దులను గుర్తించి రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఇప్పటివరకు మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. కాళేశ్వరం 27, 28 ప్యాకేజ్‌లో భాగంగా మండలాల వారిగా భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్ఓ భుజంగ్‌రావు, ఆర్డీఓలు రత్న కళ్యాణి, కోమల్‌రెడ్డి, నీటిపారుదల శాఖ ఎస్ఈ లక్ష్మి, ఈడీఎం నదీమ్, తహసీల్దార్లు, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

గణపతి మట్టి విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులు



నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం మట్టి వినాయకులను తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సోమన్న మాట్లాడుతూ మన దేశంలోని పండుగలు అన్నీ ప్రకృతితో ముడిపడి ఉన్నాయని, ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని అన్నారు. సమతుల్యం దెబ్బతింటే అనేక అనర్థాలు జరుగుతాయని, మనం ప్రత్యక్షంగా చూస్తున్నామని, మానవాళిని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి, ప్రకృతిని కాలుష్యం నుంచి కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రావు, ఉపాధ్యాయులు, చంద్రమ్మ, వెంకటేశ్వర్, వినోద్‌రెడ్డి, మురళీధర్, రాకేష్, రవీంద్ర కుమార్, నగేష్, రాజేందర్, సుమలత, స్వప్న, నర్సయ్య, శ్రీనివాస్, సంతోష్, కృష్ణ చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల అందజేత...

ఐకేపీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మహిళలకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా ఐకేపీ ఎపీఎం స్వామి మాట్లాడారు. ప్రకృతి, వాతావరణం, తాగేనీరు కలుషితం కాకూడదనే ఉద్దేశంతో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. గణపతి విగ్రహాలకు వాడే వివిధ రకాల రంగులు నిమజ్జనం రోజు నీటిలో వేయడంతో నీరు కలుషితం అవుతుందని అన్నారు. మట్టి వినాయక విగ్రహాలకు ఎలాంటి రంగులు వాడకుండా నీటిలో కరిగిపోతాయన్నారు. ప్రకృతినీ కాపాడటం అందరి బాధ్యతగా అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీఓ శేఖర్, ఐకేపీ సిబ్బంది, మహిళలు సునీతారెడ్డి, రాధిక, ప్రవీణ, రాజక్క పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో పండుగలు జరగాలి



• కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా అధికారులు శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ప్రశాంత వాతావరణం లో గణపతి నవరాత్రులను నిర్వహించాలని పేర్కొన్నారు. విగ్రహాల ప్రతిష్ట నుంచి నిమజ్జనం వరకు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. పంచాయతీ శాఖ ద్వారా లేబర్స్‌ని ఎక్కువగా నియమించాలని, ఈ విషయంలో మున్సిపల్, డీపీఓ సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అలాగే గజ ఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కంట్రోల్ రూమ్ ద్వార నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. అందరి సహకారంతో ఈ రెండు పండుగలను శాంతియుత వాతావరణం లో విజయవంతం చేయాలనీ అన్నారు. టెలి కాన్ఫరెన్స్‌లో ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఆర్డీఓలు, సంబంధిత అధికారులు ఉన్నారు.

శోభాయాత్ర రూట్ మ్యాప్ పర్యవేక్షణ : నిర్మల్

జిల్లా కేంద్రంలో గణపతి నిమజ్జన శోభాయాత్ర కొనసాగే ప్రాంతాలైన నగరేశ్వరా వాడ చౌరస్తా, గుల్జార్ మార్కెట్, గాంధీ చౌక్, బంగల్‌పేట్, వినాయక్‌సాగర్ వరకు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ కమిషనర్ సీవీఎన్ రాజు, పలువురు నాయకులు, అధికారులతో కలిసి ద్విచక్రవాహనలపై తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రానున్న గణపయ్య పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర కొనసాగే మార్గంలో పురపాలక సంఘం తరపున ప్రధాన కూడల్లో భారీ లైటింగ్స్, అక్కడక్కడ దెబ్బతిన్న రోడ్లు మరమ్మత్తు, బంగల్‌పేట్ చెరువు వద్ద భారీ క్రేన్లు, గజ ఈతగాళ్ళు, సెఫ్టీ బ్యాగ్స్, ప్రధానంగా సానిటేషన్ పరంగా శుభ్రత, చెరువు కట్టపై కట్టెలతో ఇరువైపులా రక్షణ వలయం, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో డీఈ జాదవ్ సంతోష్, కౌన్సిలర్లు బిట్లింగ్ నవీన్, ఎడిపెల్లి నరేందర్, అన్వర్ పాషా, సానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవిదాస్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

నవతెలంగాణ-నార్నూర్

ఫ్రైడే డ్రైడేలో భాగంగా శుక్రవారం గాదిగూడ మండలంలోని పరస్‌వాడ గ్రామపంచాయతీ పరిధిలోని ధర్ముగూడలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ సాయిప్రసాద్ పారిశుధ్య పనులను పరిశీలించారు. ఇంటింటా తిరుగుతూ పరిసరాలను పరిశీలిస్తూ పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. తడి పొడి చెత్తను డంపింగ్ యార్డ్‌లో వేసేందుకు సహకరించాలని కోరారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



కలెక్టర్‌ను కలిసిన సబ్ కలెక్టర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్‌గా నియమితులైన శ్రద్ధ శుక్లా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత పరిస్థితులు వారి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

నవతెలంగాణ-సిర్పూర్(టి)

భారీ వర్షాలతో వరద నీటితో మునిగిపోయిన పంటల సర్వే నిర్వహించి రైతులను ఆదుకుంటామని రాష్ట్ర ఆర్థిక శాఖ కమిటీ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని టోకిని శివారులో ప్రాంతంలో పంట పొలాలను ఆర్డిఓ సురేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును ఆయనకు తెలియజేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులతో సమగ్రంగా సర్వే చేయించి నష్టపరిహారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారిణి మధులత, ఆర్ఐ మోహన్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ డీఎస్పీపై బదిలీ వేటు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని జైనూర్‌లో చోటు చేసుకున్న అల్లర్ల నేపథ్యంలో డీఎస్పీ సదయ్యను కాగజ్‌నగర్‌కు బదిలీ చేస్తూ మల్టీ జోన్ ఐజి పి.చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగజ్‌నగర్ డీఎస్పీగా పనిచేస్తున్న కరుణాకర్‌ను ఆసిఫాబాద్ డీఎస్పీగా నియమించారు. జైనూర్ మండల కేంద్రంలో 144 సెక్షన్ లేదా 163 బిఎన్ఎస్ఎస్ కొనసాగుతుందని వెల్లడించారు.

ప్రమాదవశాత్తు వాగులో పడి మహిళ మృతి



నవతెలంగాణ-బోథ్

బట్టలు ఉతకడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని హనుమాన్‌గల్లీలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమాన్‌గల్లీకి చెందిన చాకలి వడ్నాల పోసాని(55) పట్టణ సమీపంలోని పెద్దవాగులోని బట్టల ఉతకడానికి వెళ్లి ప్రమాదవశాత్తు పడి మృతి చెందింది. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మృతదేహానికి నివాళు లర్పించి, కుటుంబానికి తక్షణమే అంత్యక్రియలకు రూ.10వేలు సాయంగా అందించారు.

దోభి ఘాట్ నిర్మిస్తా : ఎమ్మెల్యే

చాకలి వాళ్లకు ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా వీలైనంత త్వరగా ధోబీఘాట్ నిర్మించేందుకు కృషి చేస్తామని సంఘా సభ్యులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే చాకలి సంఘాన్ని మరింత అభివృద్ధికి పరిచేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి, రోగులతో మాట్లాడారు. సక్రమంగా రోగులకు చికిత్స అందించాలని డాక్టర్‌లకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌పై సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ-బోథ్

పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్ సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదనే ఫిర్యాదులతో జిల్లా అధికారులు సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్లు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ రైతులకు అండగా ఉండాల్సిన చైర్మెన్ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవడంతో భవిష్యత్తులో పని చేసేవారు బాధ్యతగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు రంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్‌లు గొర్ల రాజుయాదవ్, చాట్ల ఉమేష్, ద్యాగాల నారాయణ, లోకపు పోశెట్టి పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తునికి రూ.10వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఇచ్చోడ

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మండలంలోని దాబా(బి) గ్రామానికి చెందిన సుదర్శన్‌కు టైగర్, యువశక్తి గ్రూప్ సభ్యులు శుక్రవారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా టైగర్, యువశక్తి సభ్యుడు జాదవ్ గోపాల్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ప్రతి రోజు 4నుంచి 5లీటర్ల నీళ్లు తాగడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గోపాల్, రోహిత్ షిండే, సాయి, సచిన్, శశికాంత్, దినేష్, తౌపిక్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం

నవతెలంగాణ-నార్నూర్

ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపిన తాడిహత్నూర్ గ్రామంలోని శ్రీసేవాదాస్ విద్యా మందిర్ కరస్పాండెంట్ జాదవ్ ఉమాజీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం డీఈఓ ప్రణిత ప్రయివేట్ పాఠశాల జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ పాఠశాల నిర్వహణ, బెస్ట్ కరస్పాండెంట్‌గా ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏజెన్సీ గ్రామాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ, నాణ్యమైన విద్యను అందించి, ఉన్నత స్థానాన్ని పెంపొందించారు. ఏజెన్సీ గ్రామాల పిల్లల కోసం విద్యాభివృద్ధికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో నేత్రదానం పక్షోత్సవాలు

నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో 39వ జాతీయ నేత్రదానం పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షుడు బాల్మోహన్, ప్రోగ్రాం చైర్‌పర్సన్ వి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్రరెడ్డితో పాటు పలువురు వైద్యులు, టెక్నీషియన్లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, లయన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు నేత్రదానం మీద ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, వ్యక్తి మరణానంతరం 6 గంటలలోపు నేత్రదానం చేసిన ఎడల ఇద్దరు వ్యక్తులకు చూపును ప్రసాదించే వారవుతారని అన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని అక్కపల్లిగూడ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డు అందుకున్న జాజల శ్రీనివాస్‌ను బీఆర్ఎస్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుల్వ జనార్దన్, పట్టణ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీ ఖాన్, పార్టీ నాయకులు ఫజల్ ఖాన్, వొళ్ళాల నర్సాగౌడ్, దుమ్మల ఎల్లయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-లక్షెట్టిపేట



ప్రభుత్వ ఆస్పత్రి లక్షెట్టిపేట ఐసీటీసీ కౌన్సిలర్, వైద్య సిబ్బంది సమక్షంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని పీహెచ్‌సీ వెంకటరావుపేట్ వైద్యాధికారి డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో 'సమీకృత ఆరోగ్య క్యాంపెయిన్' ను పురస్కరించుకొని ఐసీటీసీ కౌన్సిలర్, హెల్త్ సిబ్బంది సమక్షంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ ఆంజనేయులు, హెల్త్ సూపర్‌వైజర్ అమృత, ఎమ్ఎల్‌హెచ్‌పీ నవ్యశ్రీ పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి సంస్థకు రావలసిన విద్యుత్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్)రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఏరియా ఉపాధ్యాయుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని ఆరే-5 గని ఆవరణలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణితో కలిసి పాల్గొని మాట్లాడారు. సంస్థ ఆర్థిక ప్రయోజనమైన బకాయిలను చెల్లించడానికి జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, పరిశ్రమ ఆర్థిక పురోగతి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్ అండ్ పీసీ డిపార్ట్ మెంట్ సహాయ కార్యదర్శిగా పనిచేసిన కొమ్ము బాపుకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షుడు చాట్ల అశోక్, కేంద్ర కార్యదర్శి రాజేందర్, మాదాసీ రవీందర్, గూడా శ్రీకాంత్, బోయిన మల్లేష్, కట్కూరు సతీష్, పగిడి శ్రీకాంత్, పోతరాజు రాజేందర్, ఆసరి విజయ్, గోర్ల మహేందర్, చంద్రశేఖర్, రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జన్నారం

ఈ నెం 8 నుంచి 12 వరకు నిర్వహించనున్న సీపీఐ(ఎం) శాఖ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కనికరం అశోక్ అన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అన్ని గ్రామాల్లో కాలనీల్లో ఈ సభలు నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలలో గ్రామాల్లో కాలనీలో స్యలను గుర్తించి పరిష్కారానికై ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఈ మహాసభలు విజయవంతం చేయడానికి పార్టీ కార్యకర్తలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కూకటికారి బుచ్చయ్య, కొండ గొర్ల లింగన్న, పోతు విజయశంకర్, గుడ్ల రాజన్న, అంబటి లక్ష్మణ్, మగ్గిడి జయ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత కోరారు. శుక్రవారం గోల్‌బంగ్లా 4వ వార్డులో హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ మార్పుల దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాం దున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ఆహార నియమాలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రజలు వినియోగించుకోవాలన్నారు. బెల్లంపల్లి ఆస్పత్రిలో వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జ్వరం దగ్గు ఆయాసం జలుబు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ అస్మా యూసుఫ్, కాంగ్రెస్ నాయకులు ఆసిఫ్, అబ్దుల్ జాబి, ఆర్పీ సుజాత, లలిత పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాప్తిని అరికడదాం..!



ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు అనిల్



రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

- జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్

నవతెలంగాణ-జైపూర్

రాష్ట్రంలో నమోదవుతున్న ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని అరికడుదామని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిల్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు దాటిన వారి నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్నామని అన్నారు. శుక్రవారం గంగిపల్లి గ్రామంలో గల పల్లె దవఖానలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు ద్వార గ్రామానికి చెందిన 30 మంది నుంచి రక్త నమూనాలు సేకరించినట్లు వెల్లడించారు. ఎవరికైనా పాజిటవ్ వస్తే వారికి అవసరమైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. డిస్టిక్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవీ(ఎయిడ్స్) కార్యమ్రం ద్వార గ్రామీణుల నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపుల ద్వార హెచ్ఐవీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఏం పల్లె దవఖాన మెడికల్ ఆఫీసర్ వేదశ్రీ, ఐసీటీసీ కంట్రోలర్ నరేందర్, ల్యాబ్ టెక్నిషన్ రాజేందర్, సంతోష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..

అన్ని రకాల పరీక్షలు

జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్య శిభిరం ద్వార గ్రామస్థులకు అన్ని రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ కమలాకర్ తెలిపారు. హిమోగ్లోబిన్, ఆర్‌బీఎస్ (షుగర్), మలేరియా, సుఖవ్యాధులు(హెచ్ఐవీ) పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించనున్నామని అన్నారు. వ్యాధి తీవ్రత మేరకు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ద్వార వైద్య సేవలు అందించనున్నామని పేర్కొన్నారు. మిట్టపల్లి గ్రామంలో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వార అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని అనవసరంగా ప్రయివేటు ఆస్పత్రులకు వెల్లకుండా స్థానికంగా పరిక్షలు చేసుకోవాలని కోరారు. మిట్టపల్లి గ్రామస్థులతో పాటు కానుకూరు, ముదిగుంట గ్రామాల వారికి ఇక్కడి ఆరోగ్య కేంద్రం ద్వార సేవలు అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాణితో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలు ఇచ్చిన అధికారులు ఏమయ్యారు..?

నవతెలంగాణ-జైపూర్

థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ముందు గ్రామానికి అండగా ఉంటాము..అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన సింగరేణి అధికారుల ఏమయ్యారని పెగడపల్లి గ్రామానికి చెందిన రిక్కుల సంతోష్‌రెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్లాంట్ ఏర్పాటు విషయమై 2009లో భూసేకరణ చేపట్టిన సింగరేణి అధికారులు ప్రభావిత గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ప్లాంట్ ద్వారా ఎదురవుతున్న సమస్యల పట్ల స్పందించడం లేదని పేర్కొన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ద్వారా వెలువడుతున్న దుమ్ముధూళీ గ్రామం మీద కప్పుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా గ్రామస్థులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పుడున్న ప్లాంట్‌కు తోడు మరో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు సన్నద్ధమైన సింగరేణి యాజమాన్యం ప్రభావిత గ్రామాల వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. ఎప్పటికప్పుడు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి సింగరేణి ద్వారా వైద్య సేవలు అందిస్తామని చెప్పిన అధికారులు ప్లాంట్ ఏర్పాటు నుండి ఇప్పటి వరకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని అన్నారు. విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుతో ఎదురవుతున్న ఇబ్బందుల పట్ల కలెక్టర్ వెంటనే స్పందించాలని ప్రభావిత గ్రామాల వారి సమస్యకు పరిష్కారమార్గం చూపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్లాంట్ నుండి వెలువడుతున్న దుమ్ము



చిమ్ని ద్వారా పొగతో పాటు వెదజల్లుతున్న దుమ్ము

మట్టి వినాయకులను పూజిద్దాం

నవతెలంగాణ-నస్పూర్

వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలు మట్టి వినాయకులను పూజించాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సంయుక్తంగా చేపట్టిన బంకమట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పండుగ సందర్భంగా ప్రజలంతా మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణలో, కాలుష్య నియంత్రణలో భాగస్వాములు కావాలని తెలిపారు. మట్టి వినాయకులను పూజించడంతో చెరువులు, జలాశయాలు కలుషితం కాకుండా రక్షించబడతాయని, బంకమట్టి వినాయకులను పూజించడం మన సంస్కృతి అని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేసిన వినాయక విగ్రహాలకు వివిధ రసాయనాల కలయికతో చేసిన రంగులు వేసి తయారు చేసిన వాటిని నిమజ్జనం చేసినప్పుడు తొందరగా నీటిలో, మట్టిలో కలవకపోవడంతో నీరు, నేల కలుషితమవుతాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, జల వనరుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మట్టితో తయారు చేసి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం మట్టి గణపతి మట్టి సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సబావత్



మోతిలాల్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండల అధికారి నాగేశ్వర్‌రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అధికారుల సంఘం అధ్యక్షుడు దుర్గాప్రసాద్, పర్యావరణ పరిరక్షకుడు గుండేటి యోగేశ్వర్ పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుని పూజిందామని శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు రాధాకుమారి అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ కాలనీలోని సేవ భవన్‌లో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. సింగరేణి యాజమాన్యం గత కొన్ని సంవత్సరాలుగా శ్రీరాంపూర్ ఏరియాలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందించదగిన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) పి అరవింద రావు, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, సీనియర్ పీఓ పీ కాంతారావు, సేవా కార్యదర్శి కొట్టే జ్యోతి పాల్గొన్నారు.

మందమర్రి : సింగరేణి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను శుక్రవారం పంపిణీ చేశారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు పరిసర ప్రాంత ప్రజలకు పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలతో చేసే వినాయక విగ్రహాలు కాకుండా, సింగరేణి యాజమాన్యం పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయక ప్రతిమలను సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ చేతుల మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు పైడీశ్వర్, ఎన్విరాన్మెంట్ అధికారి ప్రభాకర్, డీవైపీఎం ఎండీ ఆసిఫ్ పాల్గొన్నారు.

తాండూర్ : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పాలుపంచుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం అభినవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతి విగ్రహాలను, మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగు రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కలువడతో జల కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. దీంతో జలచరాలు, జంతు, పక్షీ మనుష్య జాతులకు హాని కలుగుతుందని తెలిపారు. పంటల దిగుబడులలో నాణ్యత దెబ్బతింటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన కోరారు. మట్టి గణపతులతోపాటు పంపిణీ చేసిన మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. మండలంలోని మాదారం టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి పిల్లలకు మట్టి గణపతి విగ్రహాల తయారీ నేర్పించారు. విద్యార్థులకు పర్యావరణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ కిరణ్ కుమార్, ఆర్ఐ అంజన్ కుమార్, పంచాయతీరాజ్ ఇంజనీర్ విష్ణు, అభినవ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సంతోష్, కాంగ్రెస్ నాయకులు ఈసా, సూరం రవీందర్, బీజేపీ నాయకులు శేషగిరి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...

తాండూర్ తెలంగాణ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడటంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మ బాపురెడ్డి, కార్యదర్శి ఠాకూర్ ఉమ్రావ్ సింగ్, ఉపాధ్యక్షుడు దేవరకొండ రాజన్న, ఎలుక రామచందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-జన్నారం

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల, నిర్మల్ జిల్లాల కార్యదర్శులు దారింగుల ఎల్లయ్య, చిందం రాజమౌళి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ నెల 9న ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందన్నారు. వృద్ధులకు సక్కగా వృద్ధాప్య పెన్షన్లు రావడం లేదన్నారు. మహిళలకు రూ.2500 ఇస్తానని మోసం చేసిందన్నారు. రైతులకు రైతు రుణమాఫీ చేయకుండా మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ నెల 9న ఐటీడీఎం కార్యాలయం ముందు ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు వేముల నర్సయ్య పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



నవతెలంగాణ-దండేపల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పాత రమేష్ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ కుమార్ దీపక్ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం దండేపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అవార్డు అందుకున్నందుకుగాను ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీసగోని శంకర్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారని ఆ కృషి ఫలితంగానే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి ఎంపిక అయ్యేవిధంగా చేసిందని ఆయన కొనియాడారు.

విద్యార్థులతో మట్టి వినాయకుల విగ్రహాల తయారి



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో వినాయకచవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్,వాడకూడాధని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు రామటెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ కలుషిత రసాయనికాలు వాడకుండా సహజ సిద్ధంగా దొరికే పువ్వులు వాడి వినాయకచవితి జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివి గీత, అంగన్‌వాడీ టీచర్ సరోజ, వనిత పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల్లో ధరల పట్టికలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని ఫెర్టిలైజర్ షాపుల డీలర్లు తప్పనిసరిగా వారి దుకాణాల ముందు యూరియా, విత్తనాలు, క్రిమిసంహారక మందులకు సంబంధించిన ధరల పట్టికలను అందుబాటులో ఉంచాలని, మండల వ్యవసాయ శాఖ అధికారి సంగీత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే రైతులకు వాటిని విక్రయించాలన్నారు. లేనియడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా రైతులు డీలర్ల నుంచి చేసిన కొనుగోళ్లకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా తీసుకోవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఐటీఐలో అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జన్నారం

ఐటీఐ కళాశాలలో ఒకటి రెండు మూడు దశలలో వివిధ ట్రేడ్లలో అడ్మిషన్లు పూర్తికాగా మిగిలిన అడ్మిషన్లకు నాలుగవ దశలో ఈ నెల 5 నుంచి 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ బి రాములు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఎస్సీ పాసైన విద్యార్థిని విద్యార్థులకు సువర్ణ అవకాశమన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నేరుగా కళాశాలలోకి వచ్చి తమ ఒరిజినల్ సర్టిఫికెట్ అందజేసిన వారికి అడ్మిషన్లు ఇవ్వబడతాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
5
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

మట్టి వినాయకుల పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. శుక్రవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు, పోస్ట్ ఆఫీస్‌లో అధికారులకు తదితరులకు గణనాథులను పంపిణీ చేశారు. ప్రజలకు ప్లాస్టర్‌తో తయారు చేసిన రంగు వినాయకులను కాకుండా మట్టి వినాయకులను వాడాలని, ప్రకృతిని కాపాడాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పృథ్వీరాజ్, ఎన్సీసీ కేర్ టేకర్ చంద్రకాంత్, వాలంటీర్లు, క్యాడెట్లు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో ఎస్డీపీ మిషన్

నవతెలంగాణ-నిర్మల్



జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చొరవతో సింగిల్ డోనర్ ప్లేట్లెట్ మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆస్పత్రి పర్యవేక్షకులు డా.సునీల్ కుమార్ తెలిపారు. ఈ పరికరం ద్వారా జనరల్ ఆస్పత్రిలో ఇన్ పేషెంట్ అడ్మిట్ అయిన వారికోసం ఎస్డీపీ డోనర్లు అందుబాటులో ఉంటే సదరు పేషెంట్‌కు ఉచితంగా ప్లేట్లెట్లు ఎక్కించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల సారంగాపూర్ మండలం చించొలి(బి) గ్రామానికి చెందిన ఓ మహిళకు 19వేల ప్లేట్ లెట్స్ ఉంటే జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఉచితంగా ప్లేట్లేట్లు ఎక్కించడం జరిగిందన్నారు. ప్రయివేట్ ఆస్పత్రిలో ఈ సౌకర్యం వినియోగించుకుంటే సదరు మహిళకు దాదాపు రూ.15వేలు వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవనాన్ని వేగంగా నిర్మించాలని, డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు ప్రబలుతున్న వేళ మెరుగైన వైద్య సేవలు అందించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు ప్రభుత్వ వైద్యులను కోరారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత ఎంపీడీఓ కార్యాలయంలో కొనసాగుతుండడం వల్ల సరియైన సౌకర్యాలు లేవన్నారు. ల్యాబ్, మిషనరి పెట్టుకోవడానికి కూడా స్థలం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో దోమల బెడద నుంచి రక్షణకు పారిశుధ్యం మెరుగు పరచాలని అన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్త పరీక్ష, మూత్ర పరీక్షలు అందుబాటులో లేవన్నారు. జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట చుట్టుపక్కల మండలాల ప్రజలు ఇక్కడికొచ్చి వైద్యం చేసుకుంటారని, కానీ ఇక్కడ సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. నూతన భవనాన్ని తొందరగా నిర్మించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పోతపల్లి మాజీ సర్పంచ్ ఆసాది పురుషోత్తం, మండల ఉపాధ్యక్షుడు భైరం లింగన్న, ప్రధాన కార్యదర్శి అల్లంపెల్లి రమేష్, గౌరవ సలహాదారులు గరిసే రవీందర్, అడ్లూరి దేవేందర్, వేల్పుల ప్రేమ్ సాగర్, పెండెం సత్తయ్య, జక్కుల రాజలింగు, గుత్తికొండ శ్రీధర్, చాతరాజు రాజేష్, అయిల్ల విజయ్, మామిడి ప్రదీప్ సన్నీ, పాల్గొన్నారు.

అమృత్ పథకం ద్వారా తాగు నీటి సమస్యకు పరిష్కారం

- దెబ్బతిన్న పైప్‌లైన్లు వెంటనే పునరుద్ధరించాలి
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

నవతెలంగాణ-జైపూర్

అమృత్ పథకం ద్వారా తాగు నీటి సమస్యకు పరిష్కారం లభిస్తోందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వివేక్ వంశీకృష్ణ అన్నారు. చెన్నూర్‌లోని 5వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి శుక్రవారం రూ. 31 కోట్లతో నిర్మించ తలపెట్టిన వాటర్ ట్యాంక్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఏ గ్రామానికి వెళ్లినా తాగు నీటి సమస్య ఎదురయ్యేదని అన్నారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ ద్వార 2 వేల కనెక్షన్లతో ఇంటింటికి తాగు నీరు సరఫరా అవుతుందని అన్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణపు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సమస్య ఏదైనా మా దృష్టికి వస్తే వెంటనే స్పందిస్తామని హామీ ఇచ్చారు.

మిషన్ భగీరథ పథకం నిర్వీర్యం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం నిర్వీర్యమైందని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మిషన్ భగీరథ పథకం అమలు కోసం గత ప్రభుత్వం రూ.40 వేల కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. కమీషన్ల కోసం మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చారని విమ్మర్శించారు. పెద్దపల్లి ఎంపీగా ఉన్నప్పుడు రూ.14 కోట్లు తాగు నీటి కోసం వెచ్చించామని, నాసిరకమైన పైపులు వాడి పనుల నిర్వాహణ నిర్వీర్యం చేశారని అన్నారు. తాగు నీటి బోర్లు వేసి వేసవి తాపం నుంచి నియోజకవర్గ ప్రజల గొంతు తడిపామని పేర్కొన్నారు. పెద్దపల్లి ఎంపీ స్వయం కృషితో నియోజకవర్గంలోని మూడు మున్సిపాల్టీలకు అమృత్ పథకం నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ విషయంలో ఢిల్లీలో సంబంధిత శాఖ మంత్రిని కలిసి నిధుల విడుదలకు కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తాగు నీటికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సమస్య ఏదైనా కలెక్టర్ వెంటనే స్పందిస్తున్నారని. గ్రామీణుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత మంత్రులపై ఒత్తిడి తెచ్చి నిధుల విడుదలకు కృషి చేస్తానని వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, కలెక్టర్ కుమార్ దీపక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి పాల్గొన్నారు.



ట్యాంక్ పనులు ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే



చెన్నూర్‌లో మాట్లాడుతున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 331/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
M.Thirupathi & Others ... OPPONENTS.
To,
1. Medi Thirupathi, S/o Linganna, Age: 35, Occ: Business, R/o H.No. 2-57, Chityal, Mdl. Kadem, Dt. Nirmal 504 202.
3. Singu Ravi, S/o Narayana, Age:34, Occ: Business, Akhilendra Traders, R/o H.No. 15-44, Shivaji Nagar, Khanapur, Dt. Nirmal.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 1,22,749/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 344/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial. DISPUTANT.
VERSUS
J Jawal Singh & Others ... OPPONENTS.
To,
1. Jadhav Jawal Singh, S/o Jadhav Dud Ram, Age: 41, Occ: Language Pandit Gr-2, R/o H.No. 1-39, Shamanaik Tanda, Hasnapur, Utnoor. Dt. Adilabad.
3. Rathod Sagar, S/o Champath Rao, Age: 36, Occ: S.G.Teacher, TWDS, R/o Shyam Naik Thanda, Hasnapur, Utnoor, Dt. Adilabad.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 5,93,675/- and the same is posted for your appearance in the above said court on **24-09-2024** by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 351/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
P.Pushpa & Others ... OPPONENTS.
To,
3. Kattoji Murali, S/o Nageshwar Rao, Age: 50, Occ: Railway contractor, R/o H.No. 4-49/1, Lonavelli, Mdl. Sirpur, Dt. Asifabad.
5. Katukojhvala Mahesh, S/o Shankaraiah, Age: 43, Occ: Business, R/o H.No.12- 255/1, Gouthami Nagar, Mancherial.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 14,88,938/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 345/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
G.Ravi & Others ... OPPONENTS.
To,
2. Gadapa Srinivas, S/o Lingam, Age: 47, Occ: Support Man, SCCL, R/o Q.No. 12/D, Pranahitha Colony, Mandamarri, Dt. Mancherial. 504 231.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 6,34,862/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 343/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial. ... DISPUTANT.
VERSUS
Abdul Saleem & Others ... OPPONENTS.
To,
2. Yacob Abdul, S/o Abdul Vazeer, Age: 37, Occ: General Mazdoor, SCCL, R/o Flat No. 304, Sri Satya Sai Apartment, Hi-tech City, Mancherial.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 4,91,750/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 347/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
K.Vasudeva Rao & Others ... OPPONENTS.
To,
3. Madasu Kistaiah, S/o Sammaiah, Age: 52, Occ: Secondary Grade Teacher, R/o H.No. 26-120, Kummari boguda, Chennur, Dt. Mancherial.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 6,82,825/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 336/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
N.Ramesh & Others ... OPPONENTS.
To,
1. Nagavena Ramesh, S/o Ramulu, Age: 35, Occ: Business, R/o H.No. 27-486/1, Bhagath Nagar, Hamaliwada, Mancherial.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 2,27,004/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 341/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
L.Rajanna & Others ... OPPONENTS.
To,
1. Lashetty Rajanna, S/o Lingaiah, Age: 41, Occ: Business, R/o H.No. 18-610, LIC Colony, Mancherial. 504 208.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 4,61,500/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 338/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial. ... DISPUTANT.
VERSUS
1.Shailaja & Others ... OPPONENTS.
To,
1. Isampally Shailaja, W/o Satyanarayana, Age: 37, Occ: Business, R/o H.No.12- 565/85, Gouthami Nagar, Mancherial.
2. Yacob Abdul, S/o Abdul Vazeer, Age: 37, Occ: General Mazdoor, SCCL, R/o Flat No. 304, Sri Satya Sai Apartment, Hi-tech City, Mancherial.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 3,40,184/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 346/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
M.Malleshaiah & Others ... OPPONENTS.
To,
1. Mekala Malleshaiah, S/o Sammaiah, Age: 45, Occ: D.M, TSRTC, R/o H.No. 23- 180/4-10, Sri Krishna Nagar, Chunnambattiwada, Mancherial.
2. Gandam Dasarath Reddy, S/o Madava Reddy, Age: 56, Occ: Driver, TSRTC, R/o H.No. 5-54/1, Kondapalli, Dt. Karimnagar.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 6,37,928/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 348/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
K.Ravi & Others ... OPPONENTS.
To,
1. Keloth Ravi, S/o Bikya, Age: 35, Occ: Business, R/o H.No. 3-11/1, Narvaipet, Mdl. Nennela, Dt. Mancherial.
4. Mekala Santhosh Kumar, S/o Durgaiah, Age: 36, Occ: General Mazdoor, SCCL, R/o H.No. 9-142/3, Arunakka Nagar, Srirampur, Dt. Mancherial.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 7,48,715/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 349/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
B.Shashidhar Rao & Others ... OPPONENTS.
To,
1. Bhaskarla Shashidhar Rao, S/o Rajeshwar Rao, Age: 22, Occ: Business, R/o H.No. 21-05, Bhagavantham wada, Mancherial. 504 208.
4. Baskarla Gangadhar Rao, S/o Rajaiah, Age: 30, Occ: Business, R/o H.No. 21-05, Bhagavantham wada, Mancherial. 504 208.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 8,27,750/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 240/2024
Between:
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial. ... DISPUTANT.
VERSUS
S.Swapna & Others ... OPPONENTS.
To,
2. Dommati Vijay Kumar, S/o Mallaiah, age: 33, Occ: Panchayat Secretary, (1357019), R/o H.No. 4-104/46, Vill: Gudipet, Mdl. Hazipur.
NOTICE
WHEREAS the Disputant M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 4,48,060/- and the same is posted for your appearance in the above said court on **24-09-2024 by 10.30 a.m.** If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place: Mancherial.
Date: 03-09-2024.
Sd/-
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 239/2024
Between:
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial. ... DISPUTANT.
VERSUS
T.Thirupathi & Others ... OPPONENTS.
To,
1. Thota Thirupathi, S/o Durgaiah, Age: 45, Occ: Business, R/o H.No. 3-12/2, vill: Kannepalli, Mdl. Dandepally, Dt. Mancherial.
2. Muthe Thirupathi, S/o Shankaraiah, Age: 35, Occ: Police Constable, Emp.No. 1555037, R/o H.No. 3-49, Vill: Kannepalli, Mdl. Dandepalli. Dt. Mancherial.
3. Gadikoppula Surender, S/o Shankaraiah, Age: 44, Occ: Coal Cutter, SCCL, E.C.No. 2935861, R/o H.No. 2-67/2, vill: Kannepalli, Mdl. Dandepally, Dt.Mancherial.
NOTICE
WHEREAS the Disputant M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 3,35,850/- and the same is posted for your appearance in the above said court on **24-09-2024 by 10.30 a.m.** If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place: Mancherial.
Date: 03-09-2024.
Sd/-
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 241/2024
Between:
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial. ...DISPUTANT.
VERSUS
S.Chandra Shekar & Others ...OPPONENTS.
To,
5. Kotte Ramesh, S/o Shankaraiah, Age: 34, Occ: Badli filler, SCCL, E.C.No. 2945060, R/o H.No. 26-68, Shirke colony, CCC Naspur. 504 302.
NOTICE
WHEREAS the Disputant M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 5,06,236/- and the same is posted for your appearance in the above said court on **24-09-2024 by 10.30 a.m.** If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place: Mancherial.
Date: 03-09-2024.
Sd/-
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 236/2024
Between:
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial. ... DISPUTANT.
VERSUS
G.Rajender & Others ...OPPONENTS.
To,
1. Gotte Rajender, S/o Janardan, Age: 39, Oce: business, R/o H.No. 12-25/1, Opp: Krishnaveni Talent school, Mandamarri, Dt. Mancherial. 504 231.
3. Nerati Sravan Kumar, S/o Ramulu, Age: 31, Occ: Gen. Maz., R.K-5, E.c.No. 2940303, R/o H.No. 8-139/1, Bhagath Singh Nagar, B-zone, RKP, Dt. Mancherial. 504 301.
NOTICE
WHEREAS the Disputant M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 1,47,132/- and the same is posted for your appearance in the above said court on **24-09-2024 by 10.30 a.m.** If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place: Mancherial.
Date: 03-09-2024.
Sd/-
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 350/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
M.Bhavani & Others ... OPPONENTS.
To,
1. Maggdi Bhavani, D/o Rajaiah, Age: 25, Occ: Business, R/o H.No. 4-89/1, Gudipet, Dubbapally, Namnur, Dt. Mancherial.
2. Mettu Ramu, S/o Lingaiah, Age: 33, Occ: General Mazdoor, SCCL, R/O H.No. 12-5-317/2, Elkalapally, Mdl. Ramagundam, Dt. Peddapalli.
3. Mandala Sampath Kumar, S/o Yelish Babu, Age: 34, Occ: Badli filler, SCCL, R/o H.No. 23-222, Chunnambatti wada, Mancherial.
4. Mothukuri Raja Shekar, S/o kanakaiah, Age: 31, Occ: General Mazdoor, SCCL, R/o H.No. 12-4-149, Laxmi puram, Mdl. Ramagundam.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 11,12,500/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 337/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
Syed Murthuza & Others ... OPPONENTS.
To,
1. Syed Murthuza, S/o Mustafa Ali, Age: 30, Occ: Business, R/o H.No. 13-773, Sanjeevaiah Colony, Mancherial. 504 208.
2. Mohd Abdul Majeed, S/o Md Abdul Quayyum, Age: 33, Occ: Jail Warden, TS Police, R/o H.No. 23-187, Kajipura, Chennur.
3. Mohd Abdul Hameed, S/o Md Abdul Quayyum, Age: 41, Occ: Business, R/o H.No. 23-187, Kajipura, Chennur, Dt. Mancherial.
4. Mohd Abdul Moqeem, S/o Mohd Khadar Abdul, Age: 44, Occ: Fast Food Centre, R/o H.No. 9-115, Modela Road, Andugulapet, Mancherial.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 2,55,130/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 339/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
U.Shankar & Others ... OPPONENTS.
To,
1. Uppari Shankar, S/o Chinnaiah, Age: 38, Occ: SGT, R/o H.No. 41-16/1, Near UPS, Old Bus Stand, Mandamarri, Dt. Mancherial.
2. Ennapureddy Sampath, S/o Mallaiah, Age: 40, Occ: Trammer, SCCL, R/o Q.No. 63/B, Pranahitha Colony, Mandamarri, Dt. Mancherial.
3. Chityala Venkateshwarlu, S/o Komuraiah, Age: 53, Occ: Chainman, SCCL, R/o Q.No. D-395, 2nd zone, Mandamarri, Dt. Mancherial. 504231.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 3,53,380/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 342/2024
Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd.,Mancherial. ... DISPUTANT.
VERSUS
M.Chandra Shekar & Others ... OPPONENTS.
To,
1. Muskha Chandra Shekar, S/o Lingaiah, Age: 34, Occ: Business, R/o H.No. 21- 271, Majid wada, Mancherial. 504208
3. Mettu Ramulu, S/o Lingaiah, Age: 35, Occ: Badli worker, SCCL, R/o H.No. 4-20- 2017, Elukapalli gate, Mdl. Ramagundam, Dt. Peddapalli.
4. Mothkuri Raja shekar, S/o Kanakaiah, Age: 45, Occ: General Mazdoor, SCCL, R/o Q.No. ST2-2836, 8-incline Colony, Godavarikhani, Dt.Peddapalli. 505 209.
NOTICE
WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 4,83,125/- and the same is posted for your appearance in the above said court on 24-09-2024 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 07-09-2024.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 237/2024
Between:
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial. ...DISPUTANT.
VERSUS
E.Prem Sagar & Others ...OPPONENTS.
To,
1. Eslavath Prem Sagar, S/o Chandu, Age: 33, Occ: Business, R/o H.No 3-262 vill: Pulimadugu, Mdl. Madamarri, Dt. Mancherial
2. Nagavath Mallesh, S/o Kotaiah, Age: 39, Occ: Support man, SCCL, E.c.No 2376758, R/o H.No. 3-64/1, Vill: Pulimadugu, Mdl. Mandamarri.
3. Lavudiya Raj Kumar, S/o Sakhlal, Age: 26, Occ: Mining Sardar, SCCL, E.C.No. 0366715, R/o H.No. 2-127/2, Rajeev thanda, Kannala, Mdl. Kamanpur, Dt. Peddapalli.
4. Jadhav Surender, S/o Mohan, Age: 41, Occ: Jr. Asst., CTO, Asifabad, Emp.No. 1357645, R/o H.No. 3-7, Sevadas Nagar, Utnoor, Dt. Adilabad.
NOTICE
WHEREAS the Disputant M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 1,84,144/- and the same is posted for your appearance in the above said court on **24-09-2024 by 10.30 a.m.** If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place: Mancherial.
Date: 03-09-2024.
Sd/-
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 238/2024
Between:
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial ...DISPUTANT.
VERSUS
N.Suresh & Others ... OPPONENTS.
To,
1. Nandi Suresh, S/o Laxmaiah, Age: 33, Occ: Business and Private employee R/o H.No. 22-95/1-3/A/1, Sri Sri Nagar, Mancherial, Dt. Mancherial.
2. Ontela Laxman, S/o Agaiah, Age: 49, Occ: Fitter, KTK-8, Bhpl, E.C.No. 2893881, R/o H.No. 11-50, Kakatiya Colony, Bhupalpalli, Dt. Bhupalpalli.
NOTICE
WHEREAS the Disputant M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 3,04,777/- and the same is posted for your appearance in the above said court on **24-09-2024 by 10.30 a.m.** If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place: Mancherial.
Date: 03-09-2024.
Sd/-
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 242/2024
Between:
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial. ... DISPUTANT.
VERSUS
G.Ravi Kumar & Others ...OPPONENTS.
To,
1. Gandla Ravi Kumar, S/o Rayamallu, Age: 35, Occ: Gen Maz, SCCL, E.c.No. 1012149, R/o SD-461, Naspur Colony, CCC Naspur. 504 302.
3. Adulapuram Harish, S/o Laxmana chary, Age:30, Occ: Asst. Foreman, SCCL, (0139257), R/o D-1205, Shirke Colony, CCC Naspur, 504302.
4. Gadigoppula Ravi Kumar, S/o Shankaraiah, Age: 34, Occ: AR Constable, (1307650), R/o SD-278, Bhagath Singh Nagar, Ramakrishnapur. 504 301.
5. Muddasani Jayakar, S/o Lachaiah, Age: 40, Occ: AR Constable, (1304867), R/o H.No. 2-62, Vill: Korvichelma, Rajampet, Mdl. Dandepally.
NOTICE
WHEREAS the Disputant M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 4,48,155/- and the same is posted for your appearance in the above said court on **24-09-2024 by 10.30 a.m.** If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place: Mancherial.
Date: 03-09-2024.
Sd/-
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 234/2024
Between:
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial. ... DISPUTANT.
VERSUS
Ch.Prashanth & Others ...OPPONENTS.
To,
1. Chindam Prashanth, S/o Ramesh, Age: 32, Occ: Business, R/o H.No. 6-6, Firdos Nagar, Luxettipet, Dt. Mancherial.
2. Namala Srinivas, S/o Narayana, Age: 43, Occ: Gen Maz, SCCL, E.C.No. 2907567, R/o T-94, CISF Colony, Near Polly Technic College, Srirampur.
5. Thani Raja Babu, S/o Narasaiah, Age: 44, Occ: Pump Operator, E.C.No. 0948745, R/o Q.No. T2-285, Uday Nagar, Godavarikhani, Dt. Peddapalli.
6. Chindam Chandra Shekar, S/o Narsaiah, Age: 40,Occ: Business, R/o H.No. 15- 133, Vinayaka Basthi, CCC Naspur, Dt. Mancherial. 504 302.
NOTICE
WHEREAS the Disputant M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 1,00,056/- and the same is posted for your appearance in the above said court on **24-09-2024 by 10.30 a.m.** If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place: Mancherial.
Date: 03-09-2024.
Sd/-
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial.

ఐటీఐలో 4వ దశ అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రభుత్వ ఐటీఐలో ఖాళీగా ఉన్న సీట్లకు 4వ దశ అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ సుజాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెం 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఐటీఐ.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. 1,2,3 దశలలో నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేయవలసిన అవసరం లేదని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌ల్లో అప్లికేషన్ ప్రింటెడ్ కాపీతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐటీఐ అడ్మిషన్స్ కొరకు హాజరు కావాలన్నారు. వాక్ ఇన్ అడ్మిషన్ సెప్టెంబర్ 11 నుంచి 20వ తేదీ ఉదయం 11గం వరకు హాజరుకావాలని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, మెకానిక్ డీజిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్మెన్ సివిల్ ట్రేడ్‌ల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

నవతెలంగాణ-వేమనపల్లి

గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ అన్నారు. నీల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నిర్వహకులతో శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో నిర్వాహకులు ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతమైన వాతవరణంలో భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని, ఉత్సవాలకు సంబందించి అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకుని అనుమతులు తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద అక్రమ విద్యుత్ కనెక్షన్లు పెట్టుకోరాదని తెలిపారు. అనుమతి లేకుండా డీజే సౌండ్స్ ఏర్పాటు చేసుకోరాదని, పేకాట, జూదం లాంటివి నిషేధమని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటుపరం చేయొద్దు

నవతెలంగాణ-వేమనపల్లి

నీల్వాయి గ్రామపంచాయతీలో గతంలో గ్రామపంచాయతీ కార్యాలయం కోసం నిర్మించిన భవనాన్ని ప్రయివేటు బ్యాంకుకు ఇచ్చేందుకు అధికారం అడ్డుపెట్టుకొని ప్రయత్నిస్తున్నారని నీల్వాయి గ్రామ యువకులు కుమ్మరిబాపు గ్రామపంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం పశు వైద్యశాల ఈ భవనంలోనే నిర్వహిస్తున్నారని ప్రయివేట్ బ్యాంకు వారికి ఇస్తే వైద్యం కోసం వచ్చే రైతులకు ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉండే మహిళా సమాఖ్య భవన్ లేదా పల్లె దావఖాన వంటి ప్రజా అవసరాల కోసం వినియోగిస్తే బాగుంటుందని అన్నారు. ప్రయివేటు బ్యాంకుకు అప్పగిస్తే ప్రభుత్వ ఆస్తులు ప్రయివేట్ పరం అయ్యే అవకాశం ఉందని భవనాన్ని బ్యాంకులకు ఇవ్వకుండా చూడాలని అన్నారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆయిల్‌ఫామ్ సాగులో రైతులు జాగ్రతలు పాటించాలని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కెఅనిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే తోటల్లో నిలిచిన నీటిని కాలువల ద్వారా వీలైనంత త్వరగా బయటకు పంపించాలని, వంగిన లేత మొక్కలను నిలద్రొక్కి అవసరమైతే కర్ర ఊతమిచ్చి మొక్కను నిలబెట్టాలని తెలిపారు.

లైంగికదాడి, హత్యాయత్నం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-తాండూర్



జైనమార్ సంఘటనలో అత్యాచారం హత్యాయత్నం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఆర్ఐ అంజన్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. జైనూర్ లాంటివ ఘటన మళ్లీ పునరావృత్తం కాకుండా నిందితున్ని కఠినంగా శిక్షించాలని కోరారు. వాస్తవం ఒకలా ఉంటే ట్విట్టర్‌లో సోషల్ మీడియాలో ఆదివాసులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండిగ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, మాజీ కోలవార్ సేవా సంఘం అధ్యక్షుడు బోగారపు సంతోష్, మాజీ సర్పంచ్ మణికుమార్, చిలకయ్య, ఊరడి మహేష్ పాల్గొన్నారు.

ఇండ్లు నిర్మించుకున్న వారు స్థానికులే

● గ్రామ సభలో తేల్చి చెప్పిన దుబ్బపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-జైపూర్

దుబ్బపల్లిలో ఇండ్లు నిర్మించుకున్న వారందరు స్థానికులేనని దుబ్బపల్లి గ్రామస్థులు తేల్చి చెప్పారు. సింగరేణి అధికారులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్ గోవింద్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ తిరుపతిలు శుక్రవారం దుబ్బపల్లిలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొన్న గ్రామస్థులు ఇక్కడున్న వారందరు అర్హులుగా తీర్మాణించాలని కోరారు. గ్రామంలో 166 నివాస గృహాలు ఆంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌తో పాటు గణపతి మండపం కలిపి మొత్తం 168 గృహాలు ఉన్నట్లు తెలిపారు. గతంలో చేపట్టిన ఇంటింటి సర్వే ఆధారంగా గ్రామంలో పున:పరిశీలించిన అధికారులతో గ్రామస్థులు గ్రామంలో తిరిగారు. ఇక్కడున్న వారందరు నిజమైన వారిగా తీర్మాణించాలని అధికారులను కోరారు. సర్వేల పేరుతో సాగదీస్తున్న సింగరేణి యాజమాన్యం తీరు ఇబ్బందిగా మారిందని గ్రామస్థులు వాపోతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇదిగో అదిగో అంటూ నిర్వాసితులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ చేపట్టిన నిర్మాణాలన్నీ నిజమైనవని నిర్ధారించి ప్రత్యామ్నయం చూపిస్తూ పరిహారం చెల్లించాలని అభ్యర్థిస్తున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న దుబ్బపల్లి గ్రామస్తులు

అర్హులకు అన్యాయం జరగదు

శ్రీరాంపూర్ ఓపన్‌కాస్ట్ గని విస్తరణలో ముంపుకు గురవుతున్న దుబ్బపల్లిలో అర్హులకు న్యాయం చేస్తామని జైపూర్ తహసీల్దార్ వనజా రెడ్డి అన్నారు. సింగరేణి అధికారులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్ గోవింద్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ తిరుపతి శుక్రవారం దుబ్బపల్లి గ్రామాన్ని సంధర్శించి గ్రామస్థులతో సమావేశమయ్యారు. ముంపు గ్రామమైన దుబ్బపల్లిలో ఇంటింటి సర్వే ఇంతకు ముందే పూర్తి చేయగా అనర్హులకు ఎంత మాత్రం చోటు లేకుండా మరోమారు సర్వే వివరాలను పున:పరిశీలించినట్లు తెలిపారు.

ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

నవతెలంగాణ-తాండూర్

ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రులను జరుపుకోవాలని ఎస్ఐ కిరణ్ కుమార్ సూచించారు. తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి కమిటీసమావేశాన్ని నిర్వహించారు. మండపాల ఏర్పాటు కోసం పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. విద్యుత్ శాఖా అనుమతితో కనెక్షన్ తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడడం, లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకుపాల్పడ్డట్టు అయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఊరేగింపు సమయంలో పోలీసు వారి ఆంక్షలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అంజన్ కుమార్, ముస్లిం మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీలకు సంబంధించిన నేతలు, గణేష్ మండపాల నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

ఎట్టకేలకు స్పందించిన అధికారులు

● ఇందారం-రామారావుపేట్ మధ్య సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాటు

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. రామారావుపేట్ గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు ఇందారం-రామారావుపేట్ మధ్య సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేస్తోంది. గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నామాల సత్యవతి తిరుపతి ఆధ్వర్యంలో ఇటీవల శ్రీరాంపూర్ సింగరేణి జనరల్ మేనేజర్‌ను కలిసి రోడ్డు పొడవు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందారం బస్టాండ్ రాజీవ్ రహదారి నుండి రామారావుపేట్ మధ్య గల చెరువు కట్ట మీదుగా ఇంతకు ముందే డబుల్ రోడ్డు నిర్మించారు. రామారావుపేట్ గ్రామానికి రావాలంటే ఇందారం మీదుగా ప్రయాణించాలి. ఇందారం-రామారావుపేట్ మధ్యన గల చెరువు కట్ట మీదుగా రోడ్డు నిర్మించినప్పటికీ రాత్రి పూట ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఈ విషయంలో



జీఎంను కలవడంతో ఆయన స్పందించి చెరువు కట్ట మీదుగా సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేపిస్తున్నారు. గ్రామస్థుల ఇబ్బందుల పట్ల సానుకూలంగా స్పందించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేపిస్తున్న జనరల్ మేనేజర్‌కు ఈ సంధర్భంగా గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల వారీగా వైద్య శిబిరాలు

● మెడికల్ ఆఫీసర్ ముస్తఫా

నవతెలంగాణ-జైపూర్

సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామాల వారిగా వైద్య శిభిరాలు ఏర్పాటు చేస్తున్నామని జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ముస్తఫా తెలిపారు. భీమారం మండలం నర్సింగాపూర్‌లో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి 54 మందికి వైద్య పరిక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జ్వరపీడితులను ముగ్గురిని గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు జ్వరాల వ్యాప్తిని అరికట్టడం కోసం తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించినట్లు తెలిపారు. నిరంతరాయంగా వర్షాలు



కురుస్తున్నందున వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రదత పాటించాలని సూచించారు. ఈ సంధర్భంగా ఇల్లిల్లూ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ వేణు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

8,9న సీపీఐ(ఎం) మహా సభలు

నవతెలంగాణ-జైపూర్

చెన్నూర్ మండల శాఖ సీపీఐ(ఎం) మహా సభలు ఈ నెల 8,9 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు బోడంకి చందు అన్నారు. శుక్రవారం చెన్నూర్ పట్టణంలో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు చెన్నూర్ పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న సభకు ముఖ్య అతిథిలుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు సంకె రవి హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రజలు, రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ ఈ సభల్లో రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిడాం సమ్మక్క, కుందారపు చంద్రన్న, కామెర మధు, తుమ్మ రేణుక, కృష్ణ, సహేన బేగం, మనమండ్ల అనసూర్య, గావిడి మదునయ్య పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని చెడ్వాయి, ఎల్కపల్లి రైతువేదికలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు 37 మంది లబ్దిదారులకు శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేవారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అందరికి అందిచ దానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులను ప్రజలకు ఇబ్బంది లేకుండా పంచాయతీ సిబ్బంది చూడాలని, గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధుల లేకపోవడంతో పనులు చేయలేకపోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు, ఎంపీడీఓ ఆల్బర్ట్, ఏఈఓ శ్రీ విద్య, బీజేపీ మండల అధ్యక్షుడు మధూకర్ పాల్గొన్నారు.

చౌటపల్లి పంచాయతీలో పోషణ మాసం

తాండూర్ : చౌటపల్లి గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రం-1,2లో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదలను పరీక్షించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కరక్రమంలో పంచాయతీ కార్యదర్శి వసంత, అంగన్‌వాడీ టీచర్లు శారదా, సక్కుబాయ్, ఆయా రాజేశ్వరి, ఆశా మల్లీశ్వరి, పాల్గొన్నారు.